తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
24 ఏప్రిల్ 2024
పేజీలు : 08

## పదేండ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డులివ్వలేదు

- ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ
- కోట్లాది రూపాయలను దోచుకున్నారు : చెన్నూరు ఎమ్మెల్యే వివేక్
- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం : ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల



**మహదేవపూర్, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** మహదేవపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటి శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను పార్లమెంట్ ఎలక్షన్లు భారీ మెజార్టీతో గెలిపించేందుకు మంగళవారం మహదేవపూర్ మిగతా 2లో..

# గాలికి బ్రిడ్జీ కూలింది!

- నిర్మాణంలో ఉన్న ఓడేడు, గర్మిళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జి గాలికి కూలిపోయింది
- మామూళ్ల మత్తులో అభివృద్ధిని మరిచిన సంబంధిత అధికారులు
- నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో కూలుతున్న బ్రిడ్జిలు



**టేకుమట్ల, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** అంతర్ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన ఓడేడు మానేరు వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి సరియైన నాణ్యత ప్రమాణాలు లేక నాసిరక నిర్మాణం చేపట్టడం వల్ల పిల్లర్లపై నిర్మాణంలో ఉన్న బీములు సోమవారం అర్ధరాత్రి వీచిన గాలికి విరిగిపడ్డాయి.అని ఈ విషయమై జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల ప్రజలు,పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.నిర్మాణంలో ఉన్న ఓడేడు గర్మిళ్లపల్లి మానేరు వాగు బ్రిడ్జి గాలికి కూలిపోవడంపై స్థానిక ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణ క్రమంలో పిల్లర్లపై భీములను ఏర్పాటు చేశారని భీముల లెవలింగ్ కోసం పెట్టిన చెక్కలు పాడైపోవడంతో బీములు కింద పడ్డాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు వంతెనలు నాసిరకంగా నిర్మాణం చేశారని, కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టు సైతం నాసిరకంగా నిర్మాణం చేశారని, అలాగే ఓడేడు, టేకుమట్ల చలి వాగు బ్రిడ్జిలు కూడా నాసిరకమైన మిగతా 3లో..

## రుణమాఫీ చేయకపోవడంతో
# రైతులకు ఇబ్బంది

- మాజీ మంత్రి కేటీ రామారావు




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు అని మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు అన్నారు వరంగల్ ఉర్సు నాని గార్డెన్స్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ సభ్యులు సుధీర్ కుమార్ అన్నారుకేవలం 1.85 తేడ ఓట్లతో ఓడిపోయాం అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఎవరైనా లబ్ధిపోందారా... అని కేటీఆర్ ప్రశ్నించారురుణమాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చారు అన్నారు రైతులకు రైతు బంధు రావడం లేదు దేవుళ్ళ పై ఓట్లు వేసి ఓటర్లను మభ్యపెడుతున్నారు బి ఆర్ ఎస్ అభ్యర్థి గెలిస్తేనే ... భాజపా కాంగ్రెస్ కు భయం ఉంటుంది చేవెళ్ల ఆలంపూర్ లో బి ఆర్ ఎస్ గెలుస్తోంది అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో 10 సీట్లు వస్తే.. కేసీఆర్ దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తాం కడియం శ్రీహరి 2013లో పార్టీలో చేరాడు 10 సంవత్సరాలలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ ఉపముఖ్యమంత్రి పదవులను అనుభవించారుకడియం శ్రీహరి... ఆరూరి రమేష్ నమ్మించి గొంతు కోశారు అన్నారు కాంగ్రెస్ వచ్చిన తరువాత రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఏర్పాడ్డాయిముఖ్యమంత్రిగా ఉండి ప్రతిపక్ష నేతగా మాట్లాడుతున్నారు వరంగల్ లో కాంగ్రెస్ 3 స్థానంలో ఉంట్టుంది అన్నారు మోదీ పాలనలో అన్ని నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి ఆదాని అంబానిలకు 14లక్షల కోట్లు మాఫీ చేశాడు శ్రీరాముడు అందరి వాడు దేవున్ని అడ్డుపెట్టుకొనీ కేసీఆర్ రాజకీయం చేయలేదు కేంద్రంకు తెలంగాణ పై చిన్నచూపు చూస్తోంది అన్నారు 10, 12 సీట్లు వస్తే దేశ రాజకీయాలలో మార్పు వస్తోందిబి ఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే పోలీసులు అధికారులు భయపడుతారు అన్నారు ఈ సమావేశంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య వరంగల్ బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ పలువురు కార్పొరేటర్ పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేదిలేదు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మంగపేట ఏప్రిల్ 23(జనంసాక్షి) :** మండలంలోనీ గ్రామాల్లో ఉండే చెరువుల శిఖం భూములు ఆక్రమించిన వారిని ఉపేక్షించేదిలేదు అని వారిపై కేసులు నమోదు చేయాలని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగపేట మండలంలోని అత్త -కోడలు చెరువుల శిఖం భూములను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు శిఖం భూములను పూర్తిగా సర్వే నిర్వహించాలని ఎవరైనా భూములను ఆక్రమించినట్లు తెలిస్తే వెంటనే వారిపై కేసులు నమోదు చేయాలని స్థానిక తహసిల్దార్ ను ఆదేశించారు. సర్వే నిర్వహించిన అనంతరం చెరువు భూములకు సరిహద్దులు నిర్ణయించాలని ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ట్రెంచ్ కొట్టాలని సూచించారు.అనంతరం కమలాపురం మంగపేట గ్రామాల మధ్య గోదావరి నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులతో మంగపేట తాహసిల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరం భారీ వర్షాలకు ముంపుకు గురై చాల మంది రైతులు నష్టపోయారని మరల పునవృత్త కాకుండా, మంగపేట పుష్కర ఘాట్ నుంచి మూడు కిలోమీటర్ల మేరకు కరకట్ట నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని,రైతులు కరకట్ట నిర్మాణ పనులకు తరితగతిన ప్రారంభమగుటకు సహకరించాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మంగపేట ప్రత్యేక అధికారి తుల రవి,ఇరిగేషన్ డి ఈ, ఆర్ రవి కుమార్,తహసిల్దార్ వీరస్వామి,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ,డిప్యూటీ తాసిల్దార్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సుగుణక్కను అఖండ మెజారిటీతో గెలిపించాలి

**● ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పిలుపు**



**ఖానాపూర్ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గోసంపల్లి గ్రామంలో పి ఎ సి ఎస్ చైర్మన్ ఆమంద శ్రీనివాస్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బిజెపి, బీఆర్ఎస్ ముదిరాజ్, తదితర కుల సంఘాల సభ్యులు వందల సంఖ్యలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడారు. బిజెపి పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, అనాలోచిత నిర్ణయాల వల్ల నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని ఆయన అన్నారు. ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే సుగుణక్కని గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, వ్యవసాయ మార్కెట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం లతోపాటు పలువురు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష రూపాయల నగదు పట్టివేత



**ఖానాపూర్ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ఎలాంటి ధ్రువపత్రాలు లేని అక్రమంగా తరలిస్తున్న లక్ష రూపాయల నగదును పట్టుకున్నట్లు ఎస్సై జి.లింబాద్రి తెలిపారు. మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం సర్కిల్ పరిధిలోని ఎగ్బాల్ పూర్ ప్రధాన దారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా నిర్మల్ నుండి మెట్పల్లి వెళుతున్న తిరుపతి వద్ద లక్ష రూపాయలను గుర్తించామన్నారు. పట్టుపడ్డ లక్ష రూపాయలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్చార్జి సంతోష్ రెడ్డి, ఏఎస్ఐ దేవ్ లతోపాటు సిబ్బంది ముజీబ్, ముఖీద్ లు ఉన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



**ఖానాపూర్ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** పట్టణంలోని పద్మావతి నగర్ కాలనీలో అక్రమంగా నిలువ ఉంచిన 55 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై జి.లింబాద్రి తెలిపారు. వివరాల్లోకి వెళితే మంగళవారం పెట్రోలింగ్ సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు బియ్యాన్ని గుర్తించామన్నారు. గుర్తించిన బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. అలాగే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచిన కడమంచి లక్ష్మణ్, పాతం పోశెట్టి, గద్దం ప్రభాకర్, కడమంచి గంగాధర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

## యువతి అదృశ్యం

**నల్లబెల్లి ఏప్రిల్ 23 (జనం సాక్షి):** యువతి అదృశ్యమైన సంఘటన మండలంలోని రుద్రగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం రుద్రగూడెం గ్రామానికి చెందిన దుంపేటి రామలింగం కూతురు దుంపేటి సహస్ర శరణ్య ఈనెల 21 సాయంత్రం కిరాణం షాపుకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళింది. ఎంతకు ఇంతకీ తిరిగి రాకపోవడంతో తండ్రి కిరాణం షాప్ వద్దకు వెళ్లి చూడగా అక్కడ కనబడలేదు. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదు. దుగ్గొండి మండలం వెంకటపురం గ్రామానికి చెందిన గోరుకంటి సత్యం తన వెంట యువతిని తీసుకొని పోయి ఉంటాడని యువతి తండ్రి దుంపేటి రామలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



**కాటారం, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జి లను ఆదేశించారు. మంగళవారం కాటారం మండలంలోని ధన్వాడ, రేగులగూడెం, గంగారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ధాన్యం శుభ్రపరుచుటలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అకాల వర్షాలు సంభవిస్తున్నందున ధాన్యపు రాసులు తడవకుండా కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జీలు, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. సాయంత్రం సమయాలలో ఆకస్మికంగా ఈదురు గాలులు, వర్షం సంభవించే అవకాశం ఉన్నందున ధాన్యపురాసులు తడవకుండా టార్పాలిన్ తో కప్పి భద్ర పరచాలని తెలిపారు. విక్రయించిన ధాన్యానికి రైతులకు నిధులు చెల్లింపుకు బ్యాంకు పాసు పుస్తకం, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీడ కొరకు షామియనాలు, తాగునీరు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో తప్పని సరిగా రిజిస్టర్ నిర్వహించాలని కొనుగోలుకు వచ్చే రైతుల వివరాలను క్రమ సంఖ్య ఆధారంగా నమోదు చేయాలని ఆయన సూచించారు.

# పదేండ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డులివ్వలేదు

మండల కేంద్రంలో శ్రీపాద చౌరస్తా ప్రధాన కూడలి ఆవరణలో కార్నర్ మీటింగ్ సమావేశము ఏర్పాటుచేసినారు. ఈ కార్నర్ మీటింగ్ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాట్లాడుతూ. నిధులు నియామకాలు ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ పార్టీ లక్షలాది రూపాయలను దూసుకున్నారని గత కాంగ్రెస్ పార్టీ అధికార ఆయంలోనే మా నాన్నగారైన వెంకటస్వామి తో పాటు శ్రీపాదరావు శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయంలోనే అభివృద్ధి జరిగిందని ప్రజలు ఆలోచించి మమ్మల్ని ఆశీర్వదించాలని నా కుమారుడైన కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మేము మీ ప్రజా సేవకు అంకితమై ప్రజల సంక్షేమం కొరకు పనిచేస్తామని ప్రజల ఆశీర్వాదం ఉండాలని అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ. స్వర్గీయ కీర్తిశేషులు శ్రీపాదరావును స్మరించుకుంటూ సర్పంచ్ స్థాయి నుండి స్పీకరిదాకా ఎదిగి మంథని నియోజకవర్గంలో అభివృద్ధికి తోడ్పడ్డ వ్యక్తిని ఈరోజు గుర్తు చేస్తున్నాను. ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ సోనియా గాంధీ మల్లికార్జునకార్గే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వములో ఈరోజు ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో వాగ్దానాలు చేసిన పథకాలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆగమైపోయిందని 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు కూడా అమలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే కాకా వెంకటస్వామి ఎంపీగా ఉన్నప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినారని అదేవిధంగా రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు నేను ఒక సంస్థ పెట్టి 500 మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చినామని ప్రజలు నామీద ఆశీర్వాదంఉంచి నన్ను ఎంపీగా గెలిపించాలని శ్రీధర్ బాబు ఆదేశాలతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పెద్ద పల్లిఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తెలివైన వ్యక్తి మంచి గుణం కలవాడని ప్రజలు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ . మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కం అశోక్ . సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఎంపీపీ రాణి బాయి. జెడ్పిటిసి గూడాల అరుణ. ఎంపీటీసీ చల్ల రమణ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా వీర హనుమాన్ శోభయాత్ర



**పెంచికల్ పేట్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంగళవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ఎల్కపల్లి హనుమాన్ నుండి ఎల్లూర్ వరకు శోభ యాత్రను చేపట్టారు. ఆయా గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన హనుమాన్ భక్తులు హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాటు చేసి మోటార్ సైకిళ్లకు జై వీర హనుమాన్ జెండాలు కట్టి, పాదయాత్రగా భక్తులు శోభయాత్ర నిర్వహించారు. ఈ శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు జడ్పీటీసీ సముద్రాల సరిత, రాజన్న దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచారి జెడ్పి చైర్మన్ కోనేరు కృష్ణ రావు, సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్, బీజేపీ నాయకులు పాల్వాయి సుధాకర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## వానరులకు అరటి పండ్లు



**ఖానాపూర్ ఎప్పుడు 23 (జనంసాక్షి) :** శ్రీ వీరాంజనేయ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ వానరులకు అరటి పనులు తినిపించారు. హనుమాన్ జయంతి సందర్భంగా దారిలో వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో అటవీ ప్రాంతంలో ఉన్న వానర సైన్యాన్ని చూసి ఆగారు. వెంటనే తన వెంట తీసుకువెళ్లిన అరటి పండ్లను ఆ వానర సైన్యానికి తినిపించారు.

## దేవరాంపల్లిలో 35 వాహనాల సీజ్

**కాటారం, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాటారం మండలం దేవరాంపల్లి లో సోమ వారం సాయంత్రం పోలీసులు కార్డన్ సెర్చ్ చేపట్టారు. కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో కొయ్యూరు, అడవి ముత్తారం ఎస్ఐలతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు, సీఆర్పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరించినట్లైతే వంద నంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ అభినవ్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా ఎన్నికలు సాఫీగా జరిగేందుకు ప్రజలు తమ ఓటు హక్కును అందరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 35 వాహనాలను సీజ్ చేశామని చెప్పారు. ఎనిమిది వాహనాలకు నంబర్ ప్లేట్లు లేవని అన్నారు.

# విద్యార్థులకు సమగ్ర కంటి పరీక్షలు



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 23(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కమిషనర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు, జాయింట్ డైరెక్టర్, జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమము ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య విద్యార్థుల సమగ్ర కంటి పరీక్ష కార్యక్రమమునకు సంబంధించిన వివరాలు తెలుపుతూ ములుగు జిల్లాలో 8.4. 2024. నుండి 23. 4. 2024. వరకు జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, బిసి హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న ఒకటి నుండి పది తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం మరియు పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ములుగు జిల్లాలో, ములుగు మండలం, వెంకటాపూర్ మండలం, గోవిందరావుపేట మండలం, తాడ్వాయి మండలం, ఏటూరునాగారం మండలం, నూగురు వెంకటాపూర్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు వైద్యాధికారులచే నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తము 2647 కు గాను 1104 బాలురు 1543 బాలికలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. దృష్టిలోపం ఉన్న పిల్లలను గుర్తించడం జరిగింది. ఇందులో మొత్తము 119 కి గాను 39 మంది బాలురు 80 మంది బాలికలు వీరికి కళ్లద్దాలు అవసరమని నిర్ధారించి వారికి ప్రభుత్వం చే కళ్లద్దాలు ఇప్పించడానికి ఇండెంట్ పెట్టారు. ఇంకా విద్యార్థులకు సంబంధించి 19 మందికి కంటికి సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వారిని ప్రాంతీయ కంటి ఆసుపత్రి వరంగల్ కు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరహరి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వప్న, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకటేష్ మరియు కంటి పరీక్షల నిపుణులు రాజన్న మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గాలికి బ్రిడ్జీ కూలింది!

నిర్మాణం చేయడం వలన గత జూలై మాసంలో కురిసిన అతి భారీ వర్షానికి బ్రిడ్జి కూలిపోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు కూరుకుపోయి ఉండటం వల్ల నాసిరకం నిర్మాణాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని,అధికారులు గుత్తేదారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, బ్రిడ్జి నిర్మాణ క్రమంలో ఉన్నప్పుడే ప్రమాదం జరిగిందని,బ్రిడ్జి నిర్మాణం పూర్తయినక బ్రిడ్జి కూలినట్లయితే పెద్ద ఎత్తున ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరిగి ఉండేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గుత్తేదారుల కక్కుర్తి బుద్ధి వల్ల గర్మిళ్లపల్లి,ఓడేడు బ్రిడ్జి, టేకుమట్ల చలి వాగు పై నిర్మించుతున్న బ్రిడ్జిలు నాసిరకం నిర్మాణాలు జరిగి కూలిపోతున్నాయని, బ్రిడ్జిల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి బ్రిడ్జి నిర్మాణాల్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎల్లారెడ్డిపల్లిలో హనుమాన్ చిన్న జయంతి వేడుకలు



**వెంకటాపూర్ (రామప్ప) మార్చి 23 (జనం సాక్షి) :** హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితుడు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆలయ పరిసరాలతో పాటు ఆలయాన్ని శుద్ధి చేశారు. కాగా ,హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# నల్లగుంటలో హనుమాన్ జయంతి వేడుకలు



**వెంకటాపూర్ (రామప్ప) మార్చి 23 (జనం సాక్షి):** హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా వెంకటాపూర్ మండలం నల్లగుంటలో రామాల యంలో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వేద పండితుడు వంశీకృష్ణ మాచార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులు,గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు,గ్రామ పెద్దలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అంతకుముందు హనుమాన్ భక్తులు, గ్రామస్తులు ఆలయ పరిసరాలతో పాటు ఆలయాన్ని శుద్ధి చేశారు. కాగా,హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆంజనేయ స్వామికి చందనం పలు పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు హనుమాన్ భక్తులు రామగిరి శ్రీనివాస్,గట్టు ప్రశాంత్ గౌడ్, మెరుగు రమేష్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**చిట్యాల ఏప్రిల్ 23( జనంసాక్షి) :** ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రం నుంచి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో 50 మంది నాయకులు కార్యకర్తలు చిట్యాల టౌన్ కమిటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో గండ్ర సత్యనారాయణ రావు బీఆర్ఎస్ నాయకులను ఆహ్వానించి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను నమ్ముకొని నా వెన్నంటి ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతానని హామీ ఇచ్చినారు. పార్టీలో చేరిన వారు చిట్యాల మాజీ సర్పంచులు పూర్ణచంద్రరావు, ఆకుల రవి, నాయకులు ఆరెపెల్లి నరసింహారావు, పుల్ల సమ్మయ్య, ఈగ కోటి,పుల్ల శైలేందర్, పుల్ల సారయ్య, చెరుకు సారయ్య, గిన్నర పోశాలు, పుల్ల భద్రయ్య, కుమార్, పుల్ల పోశయ్య, మల్లయ్య పుల్ల రవి, దొబ్బెట భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల్లో అబ్లేషన్‌పై అవగాహన



**చిట్యాల/మొగుళ్లపల్లి (జనం సాక్షి) :** ఆయిల్ ఫామ్ తోటల్లో అబ్లేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యాన, పట్టు శాఖల అధికారి సంజీవరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలోని పొల్సాని రాజేశ్వర్‌రావు ఆయిల్ ఫామ్ తోటలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పూత తీసివేసే పద్ధతి (అబ్లేషన్) పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి సంజీవ రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 14 నుండి 18 నెలల వరకు మగ, ఆడ పూత వస్తుందని, సరియైన పద్ధతిలో పరిమాణంలో నీటి తడులు, ఎరువులను అందించని ఎడల ఎక్కువగా మగపూలు, తక్కువగా ఆడ పూలు వచ్చే అవకాశమున్నట్లు తెలిపారు. వచ్చిన పూతను మూడున్నర సంవత్సరాల వరకు అబ్లేషన్ పరికరాల ద్వారా తీసి మొక్క మొదట్లో మల్చింగ్ కోసం వేయాలన్నారు. మొక్క నాటిన 4వ సంవత్సరం నుండి దిగుబడి వస్తుందని, పూత తీయడానికి ఉపయోగించే శూలం లాంటి అబ్లేషన్ ఇనుప పరికరాలను సువెన్ అయిల్ నర్సరీ రేగొండ మండలం నుండి గాని ఈజీ ఫామ్ టూల్స్ కంపెనీ, జాజుల కుంట, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్ 966676665 ద్వారా ఖరీదుపై పొందవచ్చు. వేసవిలో ఆయిల్ ఫామ్ మొక్కల పాదుల్లో జనుము, జీలుగ విత్తనాలను విత్తుకోవాలని, సరిపోయే నారు అనగా పెద్దచెట్లకు 300 నుండి 350 లీటర్ల నీరు ప్రతీ చెట్టుకు అందించాలని, అబ్లేషన్ ప్రతి ఒక్కరు చేయాలని, డ్రిప్ ద్వారా సిఫార్సు చేసిన ఎరువులను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, ఉద్యాన అధికారులు అధికారులు సునీల్ కుమార్, ఆయిల్ ఫామ్ కంపెనీ అధికారి అరవింద్, రైతులు రాజేశ్వర రావు, భూమా రావు, శేషగిరిరావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు, ఆటో ఢీ

**ఒకరు మృతి**

**ముగ్గురికి గాయాలు**

**ఖానాపురం, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** మండలంలోని బుధరావుపేట గ్రామంలో జాతీయ రహదారి పై ఆగి ఉన్న ఆటోను కారు ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాద జరిగింది ఈ ప్రమాదంలో బుధరావుపేట గ్రామానికి చెందిన సులేమాన్(34) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి నుండి వరంగల్ ఎంజీఎం తరలించారు.

## సభ ప్రాంగణాన్ని పరిశీలించిన సీపీ



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా నిర్వహిం చనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సభకు ముఖ్యమంత్రి హాజరవుతుండటంతో ఈ సభ పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులతో పోలీస్ అధికారులతో పరిశీలించారు. సభ నిర్వహించబడే ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటు, హెలిప్యాడ్,పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ మళ్ళింపు, ముఖ్యమంత్రికి కల్పించాల్సిన భద్రత ఏర్పాట్ల తో పాటు సభకు ప్రజలు చేరుకునే మార్గాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో సమీక్షా చేయడంతో పాటు అధికారులు బందోబస్తు ఏర్పాట్లపై పలుసూచనలు చేశారు.

## ఆరూరి గెలుపు కోసం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు



**తొర్రూర్ టౌన్ :ఏప్రిల్ 23 ( జనం సాక్షి) :** హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక పాటిమీద హనుమాన్ మందిరం వద్ద బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గారి గెలుపు వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి నాంది అని తెలిపారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గారిని గెలిపిస్తే మోడీ గారి సహకారంతో వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి కి అత్యధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసే సదవకాశం ఉంటుంది అని తెలిపారు. గుంటూరు కోడలు కావ్య నజిరుద్దీన్ కావాలో,స్థానికుడు ఓరుగల్లు ముద్దు బిడ్డ అరూరి రమేష్ కావాలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 23(జనం సాక్షి ):** జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని వెల్ది, అశ్వారావుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని, ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు. ఈ కేంద్రాల పరిశీలనలో డీఆర్డీఓ మొగులప్ప, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఆరు సంవత్సరాల పిల్లలకు కీలక దశ

## అంగన్వాడి సూపర్వైజర్ మనోహర



**బచ్చన్నపేట ఏప్రిల్ 23 ( జనం సాక్షి)** అంగన్వాడి కేంద్రాలలో చదువుకునే మూడు నుండి ఆరు సంవత్సరాల మధ్య పిల్లలకు కీలక దశ అని అంగన్వాడి సూపర్వైజర్ మనోహర అన్నారు. మంగళవారం గోపాల్ నగర్. బచ్చన్నపేట 3. బండ నాగారం. కట్కూరు గ్రామాల లోని అంగన్వాడి సెంటర్లలో గ్రాడ్యుయేషన్ డే లు జరిగాయి. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వచ్చే మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు సంపూర్ణ అభివృద్ధికి. వ్యక్తిత్వ విగ్రహానికి. పునాది వేస్తుందన్నారు. అదేవిధంగా కేంద్రాలలో ఆట. పాట. కథలు. సంసిద్ధత. మంచి అలవాట్లు నేర్చుకునే వయసు అని తెలిపారు. వారి అభివృద్ధి స్టార్స్ రూపంలో ఏప్రిల్ నెలలో అసెస్మెంట్స్ కార్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలకు పంపించి వారి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి. భాగ్య. కవిత. ఆయాలు రాజేశ్వరి. కవిత. అంబవ్వ. యాదలక్ష్మి. గర్భిణీ స్త్రీలు. బాలింతలు. పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు

# వైభవంగా హనుమాన్ జయంతోత్సవ వేడుకలు



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్23,జనంసాక్షి,,** హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని మంగళ వారం పట్టణంలోని భాగ్యనగర్ భక్త%శీంజనేయ మందిరం,భాగ్యనగర్ రాధాకృష్ణ మందిరం, బాలాజీవాడ వీరాంజనేయ మందిరం,ఆదర్శనగర్ శ్రీ వీరా హనుమాన్ ఆలయం, ఖిల్లా గుట్టా హనుమాన్ ఆలయం,బంగల్ పేట్ దర్వాజా హనుమాన్ , ప్రియదర్శిని నగర్ అభయాంజనేయ మందిరం పలు ఆలయాలను సందర్శించి,శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ,ప్రత్యేక పూజలు చేశారు.పండితులు ఆశీర్వచనాలు అందచేసి, తీర్థ ప్రసాదాలు అందచేశారు.అనంతరం ఆలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..శ్రీ ఆంజనేయస్వామి జయంతోత్సవము సందర్భంగా ఆలయలకు భక్తులు ఉదయం నుండే భారీ ఎత్తున వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారని,అంజనిపుత్రుని కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని ,ప్రార్థించారు .పలువురు కౌన్సిలర్లు,ఆయా ఆలయ కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# రేగొండ లో బిఆర్ఎస్ కుభారీషాక్

## కాంగ్రెస్ లోకి జెడ్పిటిసి, పిఎసిఎస్ చైర్మన్ తో సహా పలువురు నేతలు



**రేగొండ,ఏప్రిల్23(జనం సాక్షి)**రేగొండ,గోరి కొత్తపల్లి మండలాలలో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల ముందు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది.జడ్పిటిసి సాయిని విజయ ముత్యం, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, గోరి కొత్తపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మటిక సంతోష్ తో సహ మాజీ సర్పంచులు, పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి రేగొండ మండల ముఖ్య నేతలతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జెడ్పిటిసి సాయిని విజయ ముత్యం, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, గోరి కొత్తపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మటిక సంతోష్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దాసరి నారాయణరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బండి కిరణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంపీటీసీలు శ్రీధర్ గౌడ్, సందెల స్వప్న రాంబాబు, మాజీ సర్పంచ్ లు పాత పెల్లి సంతోష్, కొమ్మిడీ పద్మ కొమరారెడ్డి, లింగంపల్లి శ్వేత రాజు, పబ్బ శ్రీనివాస్ గౌడ్, నాయకులు అమ్ముల రాజయ్య, చిట్టి రెడ్డి సతీష్ రెడ్డి, బైకాని సదానందం, శ్రీధర్ల రవి లకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కండువా కత్తి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేస్తే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్టీ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఓబీసీ అధ్యక్షులు కత్తి వెంకటస్వామి, వరంగల్ జిల్లా డిసిసి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుటోజు కిష్టయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్,మేకల బిక్షపతి,పట్టెం శంకర్, బోయిన వినోద్ కుమార్,బండారి దేవేందర్,మైస సుమలత బిక్షపతి, పత్తి ప్రభాకర్,ముల్కనూరు బిక్షపతి,చిగురు మామిడి కుమారస్వామి, పొన్నగంటి వీరబ్రహ్మం,కనకం రమేష్,గంజి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్ లో నిత్య పెళ్లి కొడుకు

## ఇప్పటికే మూడు వివాహాలు చేసుకున్న ఘనుడు
## తాజాగా మరో యువతితో ప్రేమాయణం
## నిందితున్ని కఠినంగా శిక్షించాలని బాధితుల వేడుకోలు

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 23 (జనం సాక్షి)** గ్రేటర్ వరంగల్ 14 డివిజన్ సుందరయ్య నగర్ కు చెందిన మద్ది రాజేష్ (26) అనే వ్యక్తి హైదరాబాదులో కారు డ్రైవర్ గా పని చేస్తూ ఒకరికి తెలియకుండా మరొకరిని వివాహాలు చేసుకుని వేరువేరుగా కాపురాలు పెట్టారు. ఇప్పటికే మూడు పెళ్లిళ్లు చేసుకున్న రాజేష్ తాజాగా మరో యువతి తో ప్రేమాయణం కొనసాగిస్తున్నాడు. దీంతో మోసపోయామని తెలిసిన బాధిత మహిళలు వారి కుటుంబ సభ్యులు రాజేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సుందరయ్య నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధిత మహిళ తల్లిదండ్రులు నిడిగొండ సునీత శ్యాంసుందర్ లు తెలిపిన వివరాల ప్రకారం సుందరయ్య నగర్ కు చెందిన రాజేష్ హైదరాబాదులో కారు డ్రైవర్ గా పని చేస్తూ 2022, ఫిబ్రవరిలో నగరంలోని చార్ బౌలి ప్రాంతానికి చెందిన సుమప్రియ ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఆమెపై మోజు తీరిన తర్వాత అదే ఏడాది మే నెలలో హైదరాబాదుకు చెందిన శ్రావణి ని రెండో వివాహం చేసుకున్నాడు. ఆమెతో కొన్నాళ్లు కాపురం



చేసిన రాజేష్ సుందరయ్య నగర్ కు వచ్చి అదే ప్రాం తానికి చెందిన నిడిగొండ సారికతో ప్రేమాయణం సాగించి 2024, ఫిబ్రవరిలో హైదరాబాదు లోని ఆర్య సమాజ్ లో మూడవ వివాహం చేసుకున్నాడు. మూడు పెళ్లిళ్లు చేసుకున్నా రాజేష్ తెలివిగా ముగ్గురిని వేరువేరుగా మూడు చోట్ల అద్దెకు ఉంచాడు. తాజాగా ఇప్పుడు కరుణ అనే అమ్మాయితో తిరుగుతుండడంతో సుమప్రియ సారిక తల్లి దండ్రులు ఆరా తీయగా రాజేష్ గతంలో చేసుకున్న పెళ్లిళ్ల గురించి తెలిసింది. సోమవారం సుందరయ్య నగర్ కు వచ్చిన రాజేష్ ను సారిక తల్లిదండ్రులు నిలదీయగా వారి కళ్ళు కప్పి అక్కడనుండి పరారయ్యాడు. దీంతో రాజేష్ పై ఇంతేజర్ గంజ్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు జీవితాలతో ఆడుకుంటున్న రాజేష్ పై కఠినచర్యలు తీసుకొని మరో అమ్మాయికి అన్యాయం జరగకుండా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# గంజాయి విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**భైంసా ఏప్రిల్ 23 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో సోమవారం రాత్రి గంజాయి విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు భైంసా ఏఎస్పీ సుభాష్ కాంతిలాల్ పాటిల్ అన్నారు. భైంసా బస్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. పోలీసులను చూసి గంజాయి విక్రయిస్తున్న ఇరువురు పరిపోతుండగా



చేజ్ చేసి పట్టుకున్నట్లు ఏఎస్పీ తెలిపారు. ఇందులో మొత్తం ఆరుగురు ఉన్నట్లు తెలిపిన ఏఎస్పీ మరో నలుగురు పరారీలో ఉన్నట్లు వివరించారు. పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని ఏఎస్పీ తెలిపారు. అదేవిధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవ్వరు పాల్పడ్డ ఉపేక్షించేది లేదని ఏఎస్పీ హెచ్చరించారు. సీఐ రాజారెడ్డి మరియు ఎస్ఐ ఉన్నారు

# దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

## కోటంచ ఆలయ అభివృద్ధికి 12కోట్ల నిధులు

## నృసింహుని ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**రేగొండ,ఏప్రిల్23(జనం సాక్షి)**ఆలయ అభివృద్ధికి అంచనా నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలి పారు .మంగళవారం మండల ంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జిల్లా కలెక్టర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వవచనాలు అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు గురించి దేవస్థానం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు సుమారు 12 కోట్ల రూపాయలతో తయారు చేసిన ప్రతి పాదనలతో చేపట్టనున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అట్టి నిధులు ద్వారా కొడవటంచ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.రూ.3.77 కోట్ల రూపాయలతోగర్భాలయం పునర్నిర్మాణం, విమాన గోపురం, అర్ధ మండప మహా మండపం, రూ. 5 లక్షలతో అద్దాల మండపం నిర్మాణం, రూ. 1.10 లక్షలతోఆళ్వార్ నిలయం నిర్మాణం, రూ. 7.50 లక్షలతో పాకశాల నిర్మాణం, 40 లక్షలతో అన్నదాన సత్రం, 30 లక్షలతో భక్తుల క్యూ లైన్ ఏర్పాటు, రూ. 15 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, 5.50 కోట్లతో 11 కాటేజీ గదుల నిర్మాణం, రూ. 50 లక్షలతోసలాహారంతో ప్రహరి గోడ నిర్మాణానికి, 30 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, 50 లక్షలతో కార్యాలయ భవనం నిర్మాణం, 50 లక్షలతో అర్చక క్వార్టర్స్ నిర్మాణం, 9.50 లక్షలతో రేగొండ కొడవటంచ మధ్య ఆర్చి గేటు పెండింగ్ పనుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.తయారుచేసిన అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించి నిధులు కొరకు దేవాదాయశాఖకు ప్రతి పాదనలు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.రానున్న జనవరి వరకు పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు,దేవస్థానం ఈ ఓ మహేష్,ప్రదాన అర్చకులు బుచ్చమాచార్యులు,జూనియర్ అసిస్టెంట్ రవి,ఆలయ సిబ్బంది శ్రవణ్,సుదర్శన్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**వరంగల్ ప్రతినిధి: ఎప్రిల్ 23(జనంసాక్షి)**జిల్లాలో గంజాయి, మత్తు పదా ర్థాల నియం త్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. విద్యాసంస్థల సమీపంలో గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్టమైన నిఘాను ఉంచాలని, విద్యా సంస్థలలో మత్తు పదార్థాల నియంత్రణపై కమిటీలను ఏర్పాటు చేసి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో గంజాయి ఇతర మత్తు పదార్థాలను నియంత్రించడంలో చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ డీసీపీ రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు చేయడం లేదని, జిల్లా సరిహద్దుల నుండి రవాణాను అరికట్టుటకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు.గంజాయి స్మగ్లింగ్ , గంజాయి వ్యసన యువత స్థితిగతులను పసిగట్టినట్టయితే టోల్ ఫ్రీ నంబర్ 8712661111 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ,డీఈవో వాసంతి, అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ నాగేందర్ రావు, ఎసిపిలు నందిరాము, కిరణ్ కుమార్, ఫారెస్ట్ అధికారి సదానందం, అధికారి శ్రీధర్, సంబందిత అధికారి అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 23 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా పరకాల లో మారిన పోలింగ్ కేంద్రాలైన రాజిపేట అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన 47, ఉర్దూ మీడియం పాఠశాలలోని 48, 50 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల తేదీన ఓటర్లు ఇబ్బందులు పడకుండా తాగునీరు, విద్యుత్, ర్యాంపు, తదితర సదుపాయాలను ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో ఛాంబర్లో ఆర్డీవో నారాయణ, తహసల్దార్ భాస్కర్, ఇతర అధికారులతో సమావేశా మయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఈవిఎం లను భద్రపరి చేందుకు సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలి ంచారు. ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికలకు సంబం ధించిన ఫిర్యాదుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేశారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పురపాలక కమిషనర్ నర్సింగం, ఎంపీడీవో ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా

## నామినేషన్ కార్యక్రమానికి వెళ్లిన బచ్చన్నపేట బిజెపి శ్రేణులు



**బచ్చన్నపేట ఏప్రిల్ 23 ( జనం సాక్షి)**భువనగిరి పార్లమెంట్ స్థానానికి బిజెపి తరఫున పోటీ చేస్తున్న బూర నర్సయ్య గౌడ్ మంగళవారం నామినేషన్ వేస్తుండగా బచ్చన్నపేట మండలం నుండి అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు భువనగిరి కి బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూరు నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డిజనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు మరియు (డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ ) బెజడి బీరప్ప, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, కోపరేటివ్ మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, మండల సీనియర్ నాయకులు పెండెం నాగేష్, దొంతుల చంద్రమౌళి, సీతారాములు, తదితరులు ఉన్నారుు

# ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





**మంగపేట ఏప్రిల్ 23(జనంసాక్షి)**శ్రీ లక్ష్మీనరసింహదత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మల్లూరు,రాజుపేట గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభించగా మల్లూరు గ్రామంలో చలివేంద్రాన్ని నూతన్కి రాము రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా రాజుపేటలో యువ నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పూజారి శ్రీను,అనిపెద్ది మురళీమోహన్ శర్మ ,ట్రస్ట్ అధ్యక్షుడు నుతుల కంటి ఈశ్వర్ చంద్,గడ్డం కోటి,శ్రీకాంత్,ఊరుకొండ మురళి,కర్రి శ్రీను,కర్రి చందు,ాామ్మోహన్ ,కర్రి సోను,గంగల రఘు, జంగం ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుష్ఠు వ్యాధి అవగాహనా కార్యక్రమం







**కన్నాయిగూడెం, ఏప్రిల్ 23, జనం సాక్షి** కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు మంగళవారం రోజున కుష్ఠు వ్యాధిపై అవగాహనా కార్యక్రమం డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమానిత రోగులకి ఐసీడీసీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఐఈసీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందన్నారు. చర్మముపై ఏ రకమైన మచ్చలు ఉన్నా దగ్గరలోని ఆరోగ్య కార్యకర్తను కాని ఆరోగ్య కేంద్రంములలోని డాక్టర్ ని కాని సంప్రదించాలన్నారు. కుష్ఠు వ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంములలో ఉచితంగా లభిస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా రాగి రంగు కలిగి ఉంటాయి. మచ్చపై స్పర్శ ఉండదు మరియు దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావచ్చును. నరాలకు వ్యాధి సోకినచో కాళ్ళు లేక చేతులలో తిమ్మిర్లు, బలహీనత మరియు స్పర్శ కోల్పోవుట మొదలగు లక్షణములు కనిపిస్తాయి.ఈ కార్యక్రమంలో డీపీఎంఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**ఖానాపురం ఏప్రిల్23జనం సాక్షి** మండలం లోనిబుధ రావు పేట గ్రామంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆటోను కారు ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాద సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బుధరావుపేట గ్రామానికి చెందిన సులేమాన్(34) కుటుంబ సభ్యులను ఓదార్చి,సానుభూతిని ప్రకటించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లతీఫ్ బి, ఎలంశెట్టి సరిత, యాకుబ్ బి తీవ్రంగా గాయపడగా వీరిని మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం తరలించగా ఎంజీఎం ఆర్ఎంఓ తో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి ప్రాణాపాయస్థితి నుండి కాపాడాలని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వెయ్యబోమని తీర్మానం చేసిన రాజారం గ్రామస్తులు



**చెన్నూరు, ఏప్రిల్, 23 (జనం సాక్షి)** నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో గల రాజారం గ్రామస్తులు పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీకి కూడా ఓటేయ్యబోమని తీర్మానం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. 100కు పైగా గడపలున్న గ్రామస్తులు వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు గ్రామస్తులంతా కలిసి సమిష్టి తీసుకోవడంతో చర్చనీయాంశంగా మారింది.గ్రామంలోని ప్రజలంతా కలిసి పాలకులు మారినా ప్రభుత్వాలు మారిన నియోజ కవర్గ మండల నాయకులు వారే ఉంటున్నారని మా తలరాతలు మాత్రం మారడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ కఠిన నిర్ణయం తీసుకున్నారు. సుమారు 1000 మంది ఓటర్లు కలిగిన ఈ గ్రామంలో ప్రతి ఎన్నికల ముందు గ్రామంలో నెలకొన్న సమస్యలపై నాయకుల దృష్టికి తీసుకెళ్లిన వారి తీరులో మార్పు లేదు ఇచ్చిన హామీలు కలగానే మిగిలిపోయాయి. ప్రధానంగా గ్రామంలో తాగునీరు లేక అల్లాడుతున్న రవాణా మార్గం సరిగా లేక తాము నరకయాతన పడుతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడితే సమస్యలు తీరుతాయని ఎంతో ఆశతో ఉన్న మాకు అడియాశలుగానే మిగిలాయని వాపోతున్నారు. తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను తీర్చే వరకు అందరము వెనకడుగు వేయమని ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లా యంత్రాంగం తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

### మారుమోగిన జైశ్రీరామ్ నామస్మరణ

### భారీగా తరలివచ్చిన భక్తులు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 23 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని రంగసాయిపేట శ్రీ మహంకాళి దేవాలయ ప్రాంగణం నుండి మంగళవారం సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగింది. హనుమకొండ పద్మాక్షి దేవాలయం వరకు ఉత్సాహంగా కొనసాగింది. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఈ శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణ తో భక్తులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి హిందూ ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు సనాతన హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ అభివృద్ధిలోకి రావాలని కోరారు. రంగసాయిపేట నుండి ఉరుసు కరీమాబాదు మీదుగా వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ వెంకటరామ జంక్షన్ అటు నుండి పోచం మైదాన్ నుండి ఎంజీఎం మీదుగా హనుమకొండకు ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈసారి వీర శివాజీ లక్ష్మీ నరసింహ స్వామి హనుమాన్ తోపాటు అయోధ్య శ్రీ బాల రాముని చిత్రపటాలతో పెద్ద ఎత్తున ఊరేగించారు. మహిళలు భక్తులు దారి పొడవునా మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి జైపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్, సాయికుమార్, నేలకొండ భాస్కరరావు, నందాల చందర్ బాబు, నరసింహారావు తో పాటు మారుతినేని ధర్మారావు రావు పద్మ, గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఆరూరి రమేష్ మోహనా చారి, రంజిత్ రావు దితరులు పాల్గొన్నారు.

## మండల బీసీ సెల్ విస్తృతస్థాయి సమావేశం

### రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే అంతిమ లక్ష్యం

### పొరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలి



**మంగపేట ఏప్రిల్ 23(జనంసాక్షి)**మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి %ఒ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎలక్షన్స్ నిమిత్తం మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో మండలంలోని 25 గ్రామపంచాయతీలలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా వంగ రవి యాదవ్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమన్న హాజరై సమావేశాన్ని ఉద్దేశిస్తూ వంగ రవి మాటాాడుతూ పార్లమెంటు ఎలక్షన్ లో ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో ఉన్న బీసీలు అందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్లు భారత్ జూడో యాత్ర పాదయాత్ర చేశారు అని అలాగే వారి కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ రెండుసార్లు ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా సరే వదులుకొని భారతదేశంలో స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రయత్నం చేస్తున్నరాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి మన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.అలాగే రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి అవ్వగానే బీసీ కులగనన చేస్తానని రాహుల్ గాంధీ అన్నారు అని అలా చేయడం వల్ల మన బీసీ లకు మేలు జరుగుతుంది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ %ఒ% మంగపేట మండల పార్లమెంట్ ఇన్చార్జ్ పూజారి సురేందర్,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆక వెంకట్రావు,బీసీ సెల్ జిల్లా సెక్రెటరీ ఎరంగారి చంద్రశేఖర్, జిల్లా యూత్ సెక్రటరీ కోడేల నరేష్, యువజన నాయకులు ఉజ్వల చారీ,మండల ప్రధాన కార్యదర్శి కరుపోతుల నర్సయ్య గౌడ్,వీరగాని వెంకటేశ్వర్లు,మండల బీసీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీనియర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నెరడిగొండ ఏప్రిల్23(జనంసాక్షి)**ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,హనుమంతుడి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని మండలంలోని చిన్న బుగ్గారం గ్రామస్తులు దేవుని ప్రార్తించారు.మంగళవారం రోజున మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీహనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేసి అన్నదానం మహా ప్రసాదం కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయక్ కారోభారీ డావ్ గేరియా మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**టేకుమట్ల.ఏప్రిల్23(జనంసాక్షి)** బిఆర్ఎ స్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మండల కేంద్రానికి బిఆర్ఎస్ నాయ కులు మంగళవారం జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా నూతన ంగా పార్టీలో చేరిన నాయకులను ఉద్దేశి ంచి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలని కోరారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నట్లు,పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన సమర్థవంతంగా పనిచేస్తామని అన్నారు.పార్టీలో చేరిన వారు చేనేత సంక్షేమ సంఘం వైస్ చైర్మన్ పెంట రంజిత్, మామిండ్ల రమేష్,కోలుగూరి సదానందం,పెంట సుధాకర్, మచ్చ రాజేష్,మచ్చ రాములు,ఓరుగంటి రాములు,మచ్చ దేవరాజు,ఎరవెల్లి రమణయ్య,కొండ్ర రాజు,అంబాల పైడి తదితరులు ఉన్నారు.